క్లుప్తంగా

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు



కరాటేలో పతకాలు సాధించిన వంశీధర్ స్కూల్ విద్యార్థులు

బడంగ్‌పేట్: కరీంనగర్‌లో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలో బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ శ్రీవంశీధర్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 3 బంగారు, 2 రజిత, 18 కాంస్య పతకాలు సాధించడంతో పాటు చాంపియన్‌షిప్ కప్‌ను సైతం కైవసం చేసుకున్నారు. కాంటినెంటల్‌సాత్‌ఖాన్ కరాటేడో ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. సుమారు 3 వేల మంది విద్యార్థులు, 50 పాఠశాలల నుంచి తలపడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కె.కృష్ణారెడ్డి విద్యార్థులను శనివారం అభినందించారు. కార్యక్రమంలో డీన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



పతకాలతో మౌంట్ కార్మెల్ స్కూల్ విద్యార్థులు

బడంగ్‌పేట్: రంగారెడ్డి జిల్లా 67వ ఎస్‌జీఎఫ్ పోటీల్లో బడంగ్‌పేటలోని మౌంట్ కార్మెల్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. చదరంగంలో భాగ్యశ్రీ బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. స్కేటింగ్ విభాగంలో పి.వర్షిత ఐదు వందలు, వేయి మీటర్ల విభాగంలో కాంస్యం సాధించింది. పి.వరుణ్ స్కేటింగ్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుప్రభ హనీ, శిక్షకులు నోమన్‌అలీ, హఫీస్‌ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌దే అధికారం

- హ్యాట్రిక్ సాధించబోతున్నాం
- మంత్రి సబితారెడ్డి
- జోరుగా ఎన్నికల ప్రచారం



దుబ్బచర్లలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి



కల్వకోల్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి సబితారెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించబోతున్నానని విద్యాశాఖ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆకన్‌పల్లి, ఘట్టుపల్లి, రామచంద్రగూడ, పెండ్యాల, కల్వకోల్, దుబ్బచర్ల, సుభాన్‌పూర్, అయ్యావారిపల్లి, దిలావార్‌గూడ, కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం గడ్డపైన గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు డబ్బుల సంచులు నెత్తినపెట్టుకొని ప్రజలను కొనేందుకు యత్నిస్తున్నారన్నారు. కేంద్రలో బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతుల ఉసురు పోసుకున్నారని, కాంగ్రెస్ పక్క రాష్ట్రంలో 3 గంటల విద్యుత్ ఇస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, డైట్, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ అదనపు గదుల నిర్మాణం చేశామన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు సబితమ్మకు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, నాయకులు చంద్రయ్య, మల్లేష్‌యాదవ్, అంజయ్యయాదవ్, రాజునాయక్, రాఘవేందర్ రెడ్డి, పాండుయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి సర్పంచులు యాదయ్య, అనితారెడ్డి, శివనాయక్, సంధ్య, థామస్‌రెడ్డి, స్లీవారెడ్డి, పద్మపాండు, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శకుంతల ఎంపీటీసీ సభ్యులు స్వప్న, సువర్ణరెడ్డి, చంద్రయ్య పలువురు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

హుడాకాంప్లెక్స్: హైదరాబాద్‌లో దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు సంతోషంగా ఉన్నారని బీఆర్‌ఎస్ పార్టీ మహేశ్వరం అభ్యర్థి సబితారెడ్డి అన్నారు. శనివారం సరూర్‌నగర్ డివిజన్‌లోని డాక్టర్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. శాంతిభద్రతలతో పాటు అన్ని రంగాల్లో హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నేడు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరానికి వస్తున్నాయన్నారు. గతంలో ఎల్‌బీనగర్ ప్రాంతం ఎట్లుండెనో.. నేడు ఫ్లైఓవర్‌లు, అండర్‌పాస్‌ల ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌యాదవ్, అంకిరెడ్డి, బాలకిషన్, కొండల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

తుక్కుగూడ: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఆ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం రావిర్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మరోసారి మంత్రి సబితారెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, ప్రభాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేశ్వర్, అశోక్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

పహాడీషరీఫ్: మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. శ్రీరాం కాలనీలో శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోనే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతున్న సబితమ్మకు మరో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పద్మ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు కోసం

హుడాకాంప్లెక్స్: మహేశ్వరం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సబితారెడ్డికి మద్దతుగా శనివారం సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్, శంకర్‌నగర్ కాలనీలలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు బోయిని మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గత పదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్ రెడ్డి, అంకిరెడ్డి, అశోక్, రాజు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి



రావిర్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా మహ్మద్ దావూద్



మహ్మద్ దావూద్

కందుకూరు: బీఆర్‌ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని దావూద్‌గూడకు చెందిన మహ్మద్ దావూద్ నియమితులైయ్యారు. ఈ మేరకు శనివారం మంత్రి సబితారెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

షాద్‌నగర్‌రూరల్: గైరాన్ పొలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామస్తులు డిప్యూటీ తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగారెడ్డిగూడ గ్రామ శివారులోని సర్వేనంబర్ 287లో గైరాన్ పొలం ఉంది. ఈ పొలంలో కొందరు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని వారు ఆరోపించారు. వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి దారి లేకుండా గైరాన్ పొలాన్ని కబ్జాచేసి ప్రహరీ నిర్మిస్తున్నారన్నారు. దీంతో వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గైరాన్‌పొలంపై విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎంసీ రాజు, వెంకటయ్య, ప్రవీణ్, రామకృష్ణ, చెన్నయ్య, చంద్రశేఖర్, బాలయ్య పాల్గొన్నారు.

దేశభక్తి అలవర్చుకోవాలి

మొయినాబాద్: ప్రతిఒక్కరూ దేశ భక్తి అలవర్చుకోవాలని సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు పేర్కొన్నారు. మొయినాబాద్ సిద్ధార్థ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎందరో మహనీయులు జీవితాలను త్యాగం చేసి స్వాతంత్య్ర పోరాటంలో అమరులయ్యారని గుర్తు చేశారు. ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ కళాశాల అధ్యక్షుడు కావలి శ్రీకాంత్, అంజయ్, సాయి, వంశీ, వికాస్, మహేశ్ పాల్గొన్నారు.

పాలనలో కేసీఆర్ విఫలం

- ప్రజల చూపు కాంగ్రెస్ వైపే
- కచ్చితంగా అధికారం మాదే
- కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మీర్‌పేట: ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి



బడంగ్‌పేట్: ప్రచారం చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

మీర్‌పేట: హామీల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేసీఆర్ పెద్ద మోసకారి అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఆయన శనివారం డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి మీర్‌పేట, జిల్లెలగూడ పరిధిలోని కాలనీలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ పారిజాతరెడ్డి, నాయకులు శ్రీశైలం, భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ: మహేశ్వరంలో కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్లార్ గెలుపు ఖాయమని డీసీసీ కార్యదర్శి బరిగెల రాజేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జానకీరామ్, చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార హోరు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో కాంగ్రెస్ ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని నాయకులు జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆడబిడ్డల వివాహానికి లక్షతో పాటు తులం బంగారం, నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు.

కేఎల్లార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

దిల్‌సుఖ్‌నగర్: అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి కోరారు. రామకృష్ణాపురం డివిజన్‌లో కేఎల్లార్‌కు మద్దతుగా వాసవికాలనీలో శనివారం నిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఉపయోగపడుతుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాం కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గణేష్ నేత, నాయకులు ఉపేందర్‌రెడ్డి, మహేందర్, శ్రీశైలం, కల్యాణ్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, మణికంఠ, శ్రవణ్, శ్రీధర్, కృష్ణ, ఇస్మాయిల్, ఇమ్రాన్, రాజునాయక్, ప్రేమ్‌నాయక్, భాస్కర్‌నాయక్, ఇస్మాయిల్, సలీం, జావేద్, రేణుక, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు



కాంగ్రెస్ నాయకులతో ప్రచారం చేస్తున్న విజయారెడ్డి

కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయారెడ్డి

మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను పక్కగా అమలు చేస్తుందని ఆ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గొల్లూరు, అమీర్‌పేట్ గ్రామాల్లో కేఎల్లార్‌కు మద్దతుగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవ చేసే కేఎల్లార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళ ఖాతాల్లో రూ.2500 వేస్తుందన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్ రూ.4 వేలకు పెంచుతామన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు, పెట్టుబడి సహాయం, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాకార్డులు అందిస్తామన్నారు. మహిళలతో కలిసి ఇంటింటా తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, హరినాథ్‌గౌడ్, బాల్‌రాజ్, రాజేందర్, ప్రవీణ్, చంద్రమోహన్, ఆనంద్, నర్సింహ పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

మహేశ్వరంలో కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజయం సాధించడం ఖాయమని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరు రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో కేఎల్లార్ కుమారుడు అభినవ్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్న తూఫ్ర గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సాగు భూములు పంపిణీ చేశారన్నారు. మహేశ్వరంలో కేఎల్లార్ భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.

స్థానికేతరులను చిత్తుగా ఓడించాలి



అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు దేవేందర్ నాయక్



మీర్‌పేటలో శ్రీరాములుకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం: పేదలకు న్యాయం జరగాలంటే బీజేపీ రావాలని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామం మైలార్‌బాయి తండాకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్ నాయక్‌తో పాటు పలువురు కార్యకర్తలు శ్రీరాములు యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరంలో పోటీ చేస్తున్న స్థానికేతరులు సబితారెడ్డి, కేఎల్లార్‌లను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే మహేశ్వరంలో బీజేపీ గెలవాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు దళిత బంధు, బీసీ బంధు, 75 గజాల ఇంటి స్థలాలు అర్హులకు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకే ఇచ్చారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిలు నాన్ లోకల్ వారని, స్థానికంగా ఉండే తననే గెలిపించాలన్నారు. భవిష్యత్తులో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా బీజేపీలో చేరతారని తెలిపారు. ముందుగా పార్టీలో చేరిన వారికి కాషాయ కండువా వేసి అందెల ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు హన్మంత్‌నాయక్, సురేష్, పాండునాయక్, కిషన్‌నాయక్ పలువురు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే పన్నులు తగ్గిస్తాం

మీర్‌పేట: బీజేపీ అధికారంలో రాగానే మీర్‌పేటలో ఇంటి పన్నులు తగ్గిస్తామని మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రకటించారు. శనివారం గాయత్రినగర్, బృందావన్‌కాలనీ, చింతలకుంట, లెనిన్‌నగర్, త్రివేణినగర్, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ, జనప్రియా మహానగర్, శివాజీనగర్, చంద్రానగర్, బాలాపూర్ చౌరస్తాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న పేదలకే డబుల్ ఇళ్లు కేటాయించాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదన్నారు. డబుల్ ఇళ్ల పథకంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్థానికులను మోసం చేసిందన్నారు. మీర్‌పేట ప్రాంతంలో అధిక ఇంటి పన్నులు, నల్లా బిల్లులతో ప్రజలపై భారం పడుతోందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మధు, సోమేశ్వర్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

తుక్కుగూడ: డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గోవా రాష్ట్ర ఎమ్మెల్యే కేదార్ జయప్రకాష్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అవినీతితో కూరుకుపోయిందన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోపిడి చేశారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామన్నారు. శ్రీరాములుయాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు శివకుమార్, యాదగిరి రెడ్డి, నాయకులు భాస్కర్‌గౌడ్, వెంకటచారి, శ్రీనివాస్, చంద్రారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.